

# పిలాతు

చిలుకూరి దేవపుత్ర

అవి రోమనుచక్రవర్తి సీజరు పరిపాలిస్తున్న రోజులు—

అప్పటికి ఇంకా తెల్లవారనే లేదు. బహుళ పంచమి నాటి చంద్రుడువిరజిమ్ముతోన్న వెన్నెల ఎరూషలేం పట్టణం మీద మేలి ముసుగు వేసినట్టు అందంగా పరుచుకుని వుంది. ఆ రోజు 'పస్కా' పండుగయినందువల్ల ఆ వేళకే కొందరు ఆడవాళ్లు లేచి ఇళ్ళ ముంగిళ్లని చీపుర్లతో వూడుస్తూ వున్నారు.

యూదయ దేశాధిపతి పొంతి పిలాతుమొదటి అంతస్తులో నిలబడి శూన్యంలోకి చూస్తూ వున్నాడు. అతను వెన్నెలలోని చల్లదనాన్నిగానీ, వెన్నెల అలుముకున్న పట్టణ సౌందర్యాన్నిగానీ అనుభవించడం లేదు. రాత్రి రెండవ జామున వేగుల వాళ్లువచ్చి ఏసును ఆ దేశ ప్రధాన యాజకులూ

## మనల్ని మనుషుల్ని చేస్తూ

పాలరాతి మేడా?
పాతబడ్డ పెంకుటిల్లా?
పక్కకొరిగిన పూరిగుడిశా?
ఇవేవీ కానేకాదు

ఎవరయినా
ఒక అమ్మా ఒక నాన్నా
ఒక చెల్లీ అన్నా
తాతగారూ మామ్మగారూ
ఇంట్లోకి రమ్మని
సాదరంగా తీసికెడితే
మనసు తడిసి బరువెక్కిందా? లేదా?
అదొక ఆంతరంగిక ప్రపంచం మరి.

అన్నాలవేళ
వీపు మీంచి పాపాయి
మెడకు వేసిన మాల –
చలివేళ
కుంపటిచుట్టూ
విచ్చిన ఎర్రకలువల హేల –
దిగుళ్ళవేళ
దిండయిన మరో గుండె నుంచి
ఆశ్వాసాల జోల –
అదొక సుఖాల పందిరి

మాటవరసకి నీకు ఇల్లంటూ లేదనుకో
ఎక్కడ విప్పుకుంటావు
ఆనందాల మూటలు?
ఎక్కడ దించుకుంటావు
అవమానాల బరువులు?
అలసటని కుర్చీలో ఎక్కడ కూలేస్తావు?
కళ్ళు పిల్ల వేపల్ని
నిశ్చల నిద్రాతటాకంలో

ఎక్కడ జార విడుస్తావు?
కప్పుకున్న మర్యాదల్ని
తొడుక్కున్న మొహమాటాల్ని
వంకీకి తగిలించి
అరమరికల్లేని ఆప్యాయతల్ని
ఎక్కడ హత్తుకుంటావు?
మానవతా హారం కోసం
నీ వంతు ప్రేమపుష్పం
ఏ తోటలో కోసి తెస్తావు?

వీథుల్లో వేదికల్లో
ఆఫీసుల్లో అంగళ్ళలో
రూపు చెడిన తూటుపడిన గుండె
అక్కడే కదా సరయ్యేది
ఎక్కడెక్కడ ఎగిరినా గాలిపటం
కండెకే కదా చేరేది

ఒక్క వారం ఇల్లొదిలి చూడు
తిరిగి తిరిగి – తిరిగి వచ్చాక
తప్పిపోయిన కుర్రాడు
తల్లి ఒడిలో మొహం దాచుకున్నట్టు
నువ్వు –
పట్టుచీర కట్టినా
చింకిపాత చుట్టినా
అమ్మంటే అమ్మే కదా!
పాలరాతి మేడా
పాతబడ్డ పెంకుటిల్లా
పక్క కొరిగిన పూరిగుడిసే
కానేకాదు
ఇల్లంటే ఇల్లే
మనల్ని మనుషుల్ని చేస్తూ
మళ్ళీ కన్నతల్లే.

– డాక్టర్ రెంటాల శ్రీవేంకటేశ్వరరావు

(మతాచార్యులు), యూదులూ, పరిసయ్యులూ తెల్లవారే తన దగ్గరికి తీసుకురానున్నారనీ, ఏసుని తన చేతనే 'సిలువ' వేయించే టందుకే నిర్ణయించుకున్నారనీ తెలిసారు. ఆ విషయం తెలిసినప్పటి నుంచీ అతనికి నిద్ర పట్టలేదు. అతని తలలో ఎన్నో వేల ఆలోచనలు గింగిర్లుకొడుతున్నాయి.

ప్రధాన యాజకుల మీదా, యూదుల మీదా, పరిసయ్యుల మీదా ఎక్కడ లేని కోపం వస్తోంది పిలాతుకు. వీళ్ళకసలుకొంచెమైనా ఇంగితం వుందా? ఏసు మీద అనవసరంగా ఎందుకీ కసి వీళ్ళకి? ఆ సాధువుని వల పన్ని 'ఇస్కరియోతు యూదా' సాయంతో తెలివిగా పట్టుకున్నారట! ఏదో గొప్ప బందిపోటునో, ఏ పేరు మోసిన హంతకుణ్ణో పట్టుకున్నట్టు! తన పరిస్థితి ఇప్పుడు మరీ ఇరకాటమయిపోయింది. తను ఏం తీర్పు చెప్పినా ఇబ్బందే! ఏసు అపరాధి అని ఏదయినా దండన విధించాడో ప్రజలలో తను క్రూరుడయిన పాలకుడు అవుతాడు? లేదా– ప్రధాన యాజకులకు వ్యతిరేకంగా నిరపరాధి అని తీర్పు చెప్పాడో ఇక అంతే! సీజరు చక్రవర్తి దగ్గర లేనిపోనివి చెప్పి తన పదవికే ముప్పు తెచ్చిపెడతారు. అయినా ఇదేమిటో? యూదయ దేశానికి పాలకుడయిన తను ఎవ్వరికీ భయపడకూడదు. ఏ దుష్టశక్తికీ చలించకూడదు. తను భయపడాల్సిందల్లా న్యాయానికి మాత్రమే! తను చలించి పోవాల్సింది అన్యాయం తలెత్తుకున్నప్పుడు మాత్రమే!!

అక్కడ నుంచి తిన్నగా వెళ్ళి మంచం మీద కూచున్నాడు. ఆయన భార్య ఆదమరచి నిద్రబోతోంది.

ఆమె ఎన్నడూ చూడకపోయినా తను నిత్యం అభిమానించే ఏసుని కొన్ని దుష్టశక్తులు కుట్ర చేసి పట్టుకుని సిలువ వేయించే ప్రయత్నం చేస్తున్నాయని ఆమెకి తెలిసి వుంటే అలా నిద్రబోయేదా? తనతో పాటూ ఆందోళనపడుతూ వుండేదేమో!

అంతకుముందు రోజు రాత్రే "ఏసుని ఒక్కసారయినా చూడాలని వుందండీ!" అని అందామె పిలాతుతో. అతను ఏం మాట్లాడకుండా నవ్వి ఊరుకున్నాడు. ఆ ఏసుని నిజంగా చూడాలంటే సామాన్య ప్రజల్లా జీవిస్తే తప్ప వీలు కాదని పిలాతుకు తెలుసు. అయినా ఆమె తనతో అంది "ఆ ఏసు మాటల్లో ఎంత ఆకర్షణ శక్తి లేకపోతే ఆ అలగా జనం అట్లా కొండలనకా, కోనలనకా అతని బోధనలు వినడానికి వెళతారు? ఆయన ఎన్నో మహిమలు చేస్తాడట... అవన్నీ ఏమో గానీ మొన్న మన పరిచారిక చెప్పింది... గుంపులో వెళుతున్న ఏసును నిత్యం రక్తస్రావం అవుతున్న ఆవిడ ఎవరో అతని వస్త్రాన్ని తాకిందట... అంతే– వెంటనే రక్తస్రావం ఆగిపోయిందట... అప్పుడు తిరిగి చూసిన ఏసు అన్నాడట కదా– "తల్లీ నేను కాదు నీకు నయం చేసింది. నీ విశ్వాసమే నీకు నయమయ్యేలా చేసింది!" అని. ఎంత గొప్ప మాటో కదా అదీ..." అంటూ ఆవిడ చెప్తుకుని పొంగిపోతోంటే అట్లా చూస్తూ వుండిపోయాడు తను.

ఆలోచనల్లోంచి తేరుకుని హుక్కాని అంటించుకుని నిద్రలో వున్న భార్యను చూస్తున్నాడు. అట్లాంటి సమయంలో ఆమె అమాయకమైన మొహం చూడ్డం పిలాతుకు ఎంతో ఇష్టం! వెండి దీపపు సన్నని వెలుతురులో నవ్వుతున్నట్టున్న ఆమె పెదవుల్నీ,విప్పారిన కలువ పువ్వుల్లా వున్న ఆమె మొహాన్నీ తదేకంగా చూసి మళ్ళీ హుక్కా పీల్చడంలో వుండిపోయాడు పిలాతు. మరొకప్పుడయితే ఆమె నవ్వే పెదవుల్ని ఒక్కసారయినా చుంబించి వుండేవాడు.

అప్పుడప్పుడే తెల్లవారుతోంది–

ఉద్యానవనంలోని రకరకాలయిన పక్షుల కిలకిలారావాలు వినబడుతూ వున్నాయి. కూటి గురించీ, గూటి గురించీ ఆలోచనల్లేని పక్షులకు ఎంత ఆనందం! అందాల భవనాల్లో మృష్టాన్న భోజనాలతో తులతూగే సిరిసంపదలతో, నౌకర్లతో, చాకర్లతో, సేవలతో వున్నా తను అంత ఆనందాన్ని ఎన్నడయినా అనుభవించాడా? తన బ్రతుకు నిండా ఉద్వేగాలూ, ఉద్రేకాలూ, గౌరవాలూ, హోదాలూ, ఆందోళనలూ, అసంతృప్తులూ... ఇవన్నీ ఎంత క్షోభ. మమో మనిషికి!

2

పూర్తిగా తెల్లవారింది–

"పాలకులకు జయము!" తలుపు ఆవల నుంచి సేనాని మాటలు వినడంతో మెల్లగా లేచి వెళ్ళి తలుపు తీశాడు పిలాతు.

"జయము జయము!" అంటూ సేనాని వినయంగా వంగి శిరస్త్రాణాన్ని చేతిలో వుంచుకుని రోమను సాంప్రదాయంలో అభివాదం చేశాడు పిలాతుకు. సేనాని హెర్క్యులస్‌లా దృఢంగా కండలు తిరిగిన శరీరంతో వున్నాడు, కంచు కవచం తొడిగి వున్నాడు. అతని శిరస్త్రాణం మీద గుర్రపు జూలు లాంటి పొడవాటి కుచ్చు వుంది. రోమను ప్రభుత్వ ప్రసాదాలలో వున్న సైనికులలో అతను పై ఉద్యోగి.

"ఏమిటి విశేషం?" అడిగాడు పిలాతు.

"ప్రభూ! ప్రధాన యాజకులయిన అన్నా గారూ, కయిప గారూ మీ కోసం భవనం వెలుపట ఎదురు

చూస్తున్నారు... వాళ్ళిద్దరితో పాటూ యూదులూ, పరిసయ్యులూ గుంపులు గుంపులుగా వందలాది మంది వచ్చారు."

"ఊఁ... లోపలికి రమ్మని నా మాటగా చెప్పూ... వాళ్లు మాత్రమే వున్నారా? వాళ్ళతో పాటూ...

"ఏసుని కూడా తీసుకువచ్చారు ప్రభూ!"

"ఊఁ. సర్లే, సభా మంటపంలో కూచోమని చెప్పు... మరి కాసేపట్లో వస్తున్నానని చెప్పు!"

"చిత్తం!" అంటూ మరోసారి వినయంగా అభివాదం చేసి వెళ్ళిపోయాడు సేనాని.

హుక్కా పీల్చడమా... కాలకృత్యాలు తీర్చుకోవడమా... అన్న ఆలోచనల్లోంచి తేరుకోకముందే సేనాని వచ్చేశాడు... ఏమిటే అన్నట్టు చూశాడు పిలాతు.


"ప్రభూ! ఈ వేళ పస్కా పండుగయినందువల్ల భవనంలోకి రారట... అట్లా వస్తే మైల పడిపోతారట ప్రభూ!"

"అవును పాపం! పండుగ పూట ఈ రోమను అధిపతి భవనంలోకి అడుగు పెడితే మైల అయిపోరూ మరి! ధర్మాసనం వుండే భవనం కూడా మైలగానే వుంటుంది యాజకులకి! వెయ్యి పుణ్యాలలో ఒక్క ఘోరం చూసేవాళ్ళకి కూడా మైలట మైల! సరేలే, ఆ ఏసుని అయినా లోపలకి తీసుకురమ్మనమని చెప్పు! ఆ యాజకులకి బయటే ఉచితాసనాలని వేయించు. కాసేపట్లో వచ్చేస్తా!" అంటూ సేనానిని ఆదేశించి కాలకృత్యాల్ని తీర్చుకోడానికి అక్కడి నుంచి వెళ్ళిపోయాడు పిలాతు.

* * *

బాలభానుడి రాకకు స్వాగతం పలకడం కోసం మబ్బులన్నీ రంగుల్ని అలంకరించుకుని సిద్ధంగా వున్నాయి.

పిలాతు ఆత్రంగా న్యాయ పీఠానికి చేరుకోడానికి తయారు అవుతూ వున్నాడు. గోధుమరంగు అధికార దుస్తులు వేసుకుని నడుముకు నల్లటి దట్టీ బిగించుకున్నాడు. భుజాల్ని తాకుతోన్న గిరిజాల జుత్తుని పొడవాటి వెండి అద్దంలో ఓ సారి చూసుకుని



దంతపు దువ్వెనతో దువ్వుకున్నాడు. నఖశిఖ పర్యంతమూ ఓసారి అద్దంలో పరిశీలించుకుని సభా మంటపం వైపు నడిచాడు పిలాతు.

పై అంతస్తు నుంచే సభా మంటపాన్ని చూశాడు పిలాతు...

ఇద్దరి సైనికుల మధ్యన ఓ మనిషి వున్నాడు- నిర్లిప్తంగా, కరుణతో నిండిన చూపులతో, మాసిపోయి వున్న తెల్లటి నిలువుటంగీ వేసుకుని, వత్తుగా పెరిగి, సుతారంగా మెలితిరిగిన గెడ్డం, మీసాలూ వున్న ఆ మనిషి 'ఏసు' అయి వుంటాడు అని గుర్తించాడు పిలాతు. ఏసు గురించీ, అతని బోధనలు గురించీ ఎందరో కథలు కథలుగా చెబుతోంటే విన్నాడే గాని, అతన్ని చూడడం ఇదే తొలిసారి పిలాతుకు. ఎంతో అరుదయిన మనిషిని చూసినట్టు అనిపించింది పిలాతుకు. తన మనసూ, తనువూ అతి తేలిగ్గా అయిపోయినట్లుగా అనిపిస్తోంది అతన్ని చూస్తూ వుంటే.

వెంటనే కర్తవ్యం గుర్తుకు వచ్చి యాంత్రికంగా ముందుకు నడిచాడు. సభా మంటపం వైపుకి మలుపు తిరుగుతుంటే అక్కడే నిలుచున్న సేనాని "ప్రభూ! ప్రధాన యాజకులవారు బయట తమకోసరం..." అంటూ సవినయంగా చెప్పాడు పిలాతుకు.

"అవును కదూ మరిచేపోయాను!" అంటూనే భవనం బయటికి నడిచాడు పిలాతు.

బయట ఉద్యానవనంలో అంజూర చెట్టు కింద అన్నా, కయిపలనే ప్రధాన యాజకులు కూచుని వున్నారు. ఉచితాసనాల మీద, వాళ్ళ వెనుక వందలాది మంది యూదులూ, పరిసయ్యులూ నిలుచుని వున్నారు.

పిలాతు సమీపిస్తుంటే అన్నా, కయిపలు గౌరవంగా లేచి నిలబడుతూ అభివాదం చేశారు. తక్కిన వాళ్ళంతా కూడా పిలాతుకు అభివాదాల్ని చేశారు.

అభివాదాలను స్వీకరిస్తూ - "ఏమిటో ప్రధాన యాజకులయిన మామా అల్లుళ్ళు ఇద్దరూ ఇంత ఉదయమే..." అంటూనే యూదుల్నీ, పరిసయ్యుల్నీ ఓ సారి పరికించాడు పిలాతు.

"తమకు తెలియనిదేముంది? ఏసు అనే దేశ దిమ్మరిని పట్టి తెచ్చాము!" అన్నాడు అన్నా.

"వాడు వట్టి దేశ దిమ్మరే అయితే ఎవరికీ ఏ బాధా వుండేది కాదు... వాడు పొగరుబోతూ, తిరుగుబాటుదారు కూడా ప్రభూ! పైగా వాడు యూదుల రాజనీ, దేవుడి కుమారుడని ప్రచారం చేసుకుంటున్నాడు" అన్నాడు కయిప.

"వాడు ఎంతటి పొగరుబోతంటే... మన ఊళ్ళోని దేవాలయాన్ని పడగొట్టండి మూడు రోజుల్లో కట్టించేస్తానన్నాడు. ధనవంతులు దేవుని రాజ్యంలో చేరడానికి పనికిరారని పెద్ద ఎత్తునా ప్రచారం... అంతటి పొగరుబోతు!"

"మనిషి చూస్తే అట్లా కనిపించడే!"

"అవన్నీ దొంగ వేషాలు" అన్నారు ఎవరో యూదులలో నుంచి ఓ ముసలాడు.

"అవును. అవన్నీ దొంగ వేషాలే!" అన్నాయి అక్కడ వున్న గుంపులు ముక్తకంఠంతో.

"ప్రభూ!" అంటూ ఓ పరిచారిక పిలాతుకు ఓ పత్రం అందించింది. ఆ పరిచారిక తన భార్య పంపించే

చిరుకోపంతో ఆమె వైపు ఓసారి చూసి ఆ పత్రం చదువుకున్నాడు. అందులో - 'ఏసుని ఏం చేయకండి. ఆ సాధువు కఠిన శిక్షలతో యాతన పడ్డట్టు రాత్రంతా నాకు ఒకటే కలలు! తీరా లేచి చూద్దును కదా! ఏసుని మీ తీర్పు కోసరం తీసుకువచ్చారని పరిచారిక చెప్పింది. అందుకే ఈ పత్రం పంపుతున్నా. ఆ సాధువుకి దయచేసి ఏ శిక్షా విధించకండి!" అని వుంది. ఆ పత్రాన్ని తిరిగి పరిచారికకి అందించేసి వెళ్ళమన్నట్టు కను సైగతో ఆదేశించాడు. ఆమె వెళ్ళిపోయింది.

ఇక అక్కడ వాళ్ళతో ఏం మాట్లాడినా అందరి అభిప్రాయం ఒకటే అనిపించిది- "సరే, నిందితుడిని కూడా ప్రశ్నించాలి కదా తీర్పు చెప్పే ముందు" అన్నాడు పిలాతు.

"అయితే పాలకులు- వాడి నంగి వేషాలనీ, నక్క వినయాలనీ, దొంగ చూపులనీ ఒక కంట కనిపెట్టాలి! అన్నాడు కయిప.

తనని తక్కువ అంచనా వేసి మాట్లాడుతున్న కయిపని ఓ సారి చూసి చిత్రంగా నవ్వి భవనంలోకి వెళ్ళిపోయినాడు పిలాతు.

సభా మంటపమంతా ఖాళీగానే వుంది. ఏసూ, అతన్ని బంధించి వున్న ఇద్దరు సైనికులు తప్ప.

పిలాతు ఏసు దగ్గరగా వచ్చి ఓసారి అతన్ని ఎగాదిగా చూశాడు.

ఏసు పిలాతు వైపు అతి మామూలుగా చూసి, తర్వాత ఎటో చూస్తూ వుండిపోయాడు.

"నువ్వేనా ఏసువు?" అడిగాడు పిలాతు.

అవునన్నట్టు తల ఊపాడు ఏసు- పిలాతు వైపు చూడకుండానే.

"ఎక్కడ నుంచీ వచ్చావు?"

మౌనంగా వున్నాడు ఏసు.

మళ్ళీ అడిగాడు పిలాతు- అదే ప్రశ్నని.

ఈసారి కూడా మౌనంగా వుండడం చూసి "నేను అడిగిన వాటికి సమా

ధానం చెప్పాల్సి వుంటుంది. లేకుంటే నాకు నిజానిజాలు ఎట్లా తెలుస్తాయి? నేను నిన్ను సిలువ వేయడానికీ, నిన్ను ఏ శిక్ష వేయకుండా వదిలివేయడానికి నాకు అధికారం వుంది. అవతల ప్రధాన యాజకులగుంపు నీ మీద లెక్కలేనన్ని నేరాలు మోపుతోంది!" అన్నాడు పిలాతు.

అయినా మౌనంగానే వున్నాడు ఏసు.

"నువ్వు యూదుల రాజువా?" విసుగు చెందకుండా అడిగాడు పిలాతు.

"మీరు ఆ ప్రధాన యాజకులూ, యూదులూ, పరిసయ్యులూ అన్న మాటలు విన్నారులా వుంది!" అన్నాడు ఏసు.


"ఎవరంటేనేం గానీ, నువ్వు 'యూదుల రాజుని నేను' అని అన్నావా? లేదా?... పోనీ, అవు దామనుకుంటున్నావా?"

"మీరు పొరబడుతున్నారు పిలాతు గారూ! నేను రాజుని అన్నా, చక్రవర్తిని

## అయిదు రోజుల దీపావళి

ఉత్తర భారతదేశంలో దీపావళిని నరకచతుర్దశి ముందు రోజయిన త్రయోదశి నుంచి బలిపాడ్యమికి తర్వాతి రోజయిన విదియ వరకు– అయిదు రోజులు ఘనంగా జరుపుకుంటారు.

– సి.హెచ్ లక్ష్మి



అన్నా ఈలోక విషయాలకి సంబంధించి కాదు. నా లోకం వేరు... నా తత్వం వేరు... నేను ఇంతవరకూ ప్రభోధించింది వేరు. చాలా మంది అందరికీ కనబడే ఈ లోకంతో నేను చెప్పిన వాటిని ముడి పెడ్తారు!"

"అంటే?"

"నేను నిజంగా యూదుల రాజునే కావాలనుకొని వుంటే నా శిష్యులతోనూ, నన్ను వెంబడించే జన సమూహాలతోనూ ఎన్నో పోరాటాలు చేయించి వుండేవాడిని. నేను నా తండ్రి యెహోవా పేరున ఈ లోకానికి దేవుని రాజ్యం గురించి చెప్పేందుకు వచ్చాను.

"నువ్వు 'దేవుని కుమారుడిని' అనడం పాపమనీ, నేరమనీ వాళ్లు నీ మీద నింద వేస్తున్నారు!"

"అసలు దేవుని కుమారుడు కాని వాడు ఎవరు? అందరూ ఆయన సృష్టించిన బిడ్డలే కదా! వాళ్లకి ఆ నమ్మకం లేదు మరి! నేను దేవుని కుమారుడననే నమ్మకం నాకు వుంది. అందుకే సోదరభావంతో మెలగాలని– ఎదుటివారిని ప్రేమించమన్నాను. మీకు న్నదాంట్లో లేనివానికి ఇవ్వమన్నాను. ఎదుటి మనిషి బాధలకి ఏడవమన్నాను. అప్పుడు దేవుని రాజ్యం ఎక్కడో వుండదు పిలాతు గారూ! మన మధ్యనే వుంటుంది. అటువంటి రాజ్యానికి నేను కాక మరెవరవుతారు– రాజు!"

ఏమీ ప్రశ్నించాలని అనిపించడం లేదు పిలాతుకు. మౌనంగానే కాసేపు ఏసుని చూస్తూ వుండిపోయాడు.

ఏమనుకున్నాడో ఏమో అక్కడి నించి మెల్లగా అడుగులు వేస్తూ భవనం బయటికి వెళ్ళాడు.

అన్నా, కయిపలూ, తక్కినవాళ్ళూ పిలాతు ఏం చెబుతాడా అని ఉత్కంఠతో ఎదురు చూస్తూ వున్నారు.

అక్కడున్న వాళ్లందర్నీ ఉద్దేశించి అన్నాడు పిలాతు "నాకు అతనిలో ఏ నేరమూ కనబడలేదండీ!"

"పాలకులు ఇట్లా మాట్లాడడం చిత్రంగా వుంది!" అన్నాడు అన్నా– కయిపవైపు అదోలా చూస్తూ.

"అదేమిటీ! మీకు ఆ ఏసులో ఏ నేరమూ కనబడలేదా? వాడి నంగి వేషాలతో మిమ్మల్ని కూడా కట్టిపడవే శాడు! అలగా జనాన్ని బుట్టలో వేసుకున్నట్టే మిమ్మల్ని కూడా... అంటూ వ్యంగ్యంగాఅంటూ వున్న కయిప వైపు



## నగ్నంగా నవ్వింది పిండం

యూనివర్సిటీ దాకా బరువు
గా మోసుకొచ్చిన శీలం
వర్శిటీ 'సియో'నియమాల తాకిడి
కి, అయ్యింది సుడిగాలిలో దీపం
బిగించి కట్టిన చేస్టిటీ బెల్టులో
తెగించి పోతూనే వున్నాయ్ మానాలు
థీసిస్ సంతకాల రూపంలోనో
పరీక్ష పాస్ భయంతోనో
బాకాల చప్పళ్ళ పర్వంలోనో
పరీక్ష తప్పబోయి పాసవ్వడం
నెల తప్పక తప్పడం



హాస్టలు చెత్తకుండీలో
రెక్క తెగిన పిండం
ఏదీకాదు అబద్ధం
శీల పరీక్షలు
వేసెక్టమీ సర్టిఫికెట్లు
ఎందుకొచ్చిన ఇక్కట్లు?
నవ్వింది
చదువురాని చదువుకోని పిండం
భూదేవి చెవులు బద్దలయ్యేలా
నగ్నంగా నవ్వింది పిండం
చచ్చిపోయేదాకా కసిగా-

— డాక్టర్ యశస్వి

(నాలుగైదు ఏళ్ళ క్రితం కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో ఒక మెడికో ప్రొఫెసర్ వల్ల ప్రెగ్నెంట్ అయి, పిల్లను కని, హాస్టలు చెత్తకుండీలో వేసినప్పుడు స్పందించి ఈ కవిత కొంతవరకు వ్రాసి వదిలేశాను. కానీ ఈ మధ్య మళ్ళీ పుస్తకాల్లో 'ఇది యూనివర్సిటీలా? యోనివర్శిటీలా?' అని హెడ్డింగుల క్రింద ప్రొఫెసర్లు బలవంతంగా లేడీ స్టూడెంట్స్‌ని ఏడిపిస్తున్నారో చదివి ఈ కవిత పూర్తి చేశాను)

చూసి "కయిపగారూ!" అంటూ సున్నితంగానే గద్దించాడు పిలాతు.

"క్షమించాలి పాలకులు! మీ శక్తి సామర్థ్యాలను మేము శంకించలేదు అని మీరు గుర్తించాలి. పోతే, వాడి బేల చూపులూ, మాటల్లోని కృత్రిమ మార్దవం వాడి అసలు స్వరూపాన్ని చూడకుండా చేస్తోందనే నా వాదన!" అంటూ తన మాటల్ని సమర్థించుకున్నాడు కయిప.

యూదులూ, పరిసయ్యులూ, గుసగుసలాడడం పిలాతు ఓ కంట గమనించకపోలేదు.

"ప్రభూ ఒక్క విషయం! ఏసు అపరాధి కాదని కదా మీ ఉద్దేశం... దేవుడయిన యెహోవా విశ్రాంతి దినంగా ఏర్పాటు చేసిన ఆదివారాన్ని అనాదిగా ఎంతో నిష్ఠతో దేశదేశాలూ పాటిస్తున్న విషయం తమకు తెలియనిది కాదు..." అంటూ ఆగాడు అన్నా.

"తెలుసు!" అన్నాడు పిలాతు గంభీరంగానే.

అట్లాంటి విశ్రాంతి దినాన ఎవ్వరు ఏ పని చేసినా ఆచారవంతులు సహించరు. అటువంటి సదాచారాన్ని ఈ ఏసు ధిక్కరించడం ఈ దేశ ప్రజలకందరికీ తెలుసు. ధిక్కరించడమంటే అట్లా ఇట్లా కాదు- విశ్రాంతి దినంలో పని చేయడం తప్పు కాదని ఒకటే ప్రచారం. ఇది నేరం కాదా? పైగా వెధవ ఉపమానం ఒకటి చెబుతూ వుంటాడు... ఏమనీ- విశ్రాంతి దినంలో ఎవరి పశువయినా గుంటలో పడితే ఆ వేళ పనిచేయకూడదని దాన్ని అట్లానే వదిలేస్తారా? తీస్తారుకదా! అంటూ..." అన్నాడు ఆవేశంతో అన్నా.

"మరొక్క విషయం పాలకులకు విన్నవిస్తున్నాను... ప్రభుత్వానికి పన్నులు కట్టించుకోవడం అవసరం కదా! ప్రజల నుంచీ పన్ను వసూలు చేయకపోతే ప్రభుత్వం నడుస్తుందా? బొక్కసం ఖాళీ అయిపోదూ!" అంటూ చెప్తూ పోతూ ఆగాడు కయిప.

"అవును" అన్నాడు పిలాతు ముక్తసరిగా.

"మరి ఈ ఏసు పన్నులు కట్టవద్దని కూడా పెద్ద ఎత్తున ప్రచారం... చక్రవర్తి గారి బొక్కసాన్నివీడి ముత్తాత నింపుతాడా? వీడు తన దేశమయిన గలిలియ నుంచీ ఇక్కడి దాకా ఇలా ప్రచారం చేస్తూనే వున్నాడు ప్రభూ!"

'గలిలియ' దేశం పేరు వింటూనే ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు పిలాతు- కయిప వైపు చూస్తూ...

"అంటే ఏసుది గలిలయదేశమా?"

"అవును ప్రభూ!"

"మరయితే ఒక పని చేస్తే సరి! గలిలియ పాలకుడయిన హేరోదు దగ్గరికి ఏసుని పంపితేనో! అసలూ- ఏసుని నేను శిక్షించడం కంటే అతని స్వదేశ పాలకులు శిక్షించడమే సమంజసంగా వుంటుంది!"

"అదికాదు ప్రభూ!" అని అన్నా, కయిపలు అనబోయేంతలో సేనానిని రమ్మని సంజ్ఞ చేశాడు పిలాతు. సేనాని నమ్రతగా వచ్చి నిలుచున్నాడు పిలాతు దగ్గర.

"ఏసుని గలిలియ పాలకుడు హేరోదుకు అప్పగించి రావాలి!" అంటూ ఆజ్ఞాపించాడు పిలాతు.

"చిత్తం ప్రభూ!" అంటూ వెళ్ళిపోయాడు సేనాని.

"మీరు అనవసరంగా తొందర పడుతున్నారు ప్రభూ! తిరుగుబోతుల్నీ, తిరుగుబాటుదారుల్నీ స్వంత దేశాల పాలకులే తీర్పు చెప్పాలన్న నిబంధన ఏమీ లేదు కదా? ఇట్లాంటి విషయాల్లో అసలు జాప్యం అన్నదే వుండకూడదు ప్రభూ!" అన్నాడు కయిప.

"నిజమే కయిపగారూ! ఇక్కడ ఒక్క చిన్న విషయం గమనించాలి మీరు. హేరోదు గారి దేశానికి సంబంధించిన మనిషికి నేను తీర్పు చెప్పడం, శిక్ష వేయడం అన్నవి హేరోదు అధికారాన్ని కించపరచడమే అవుతుంది... ఇక జాప్యం అంటారా- అట్లాంటిదేమీ వుండదు. హేరోదు గారు పస్కా పండుగకి గానూ వచ్చి ఈ ఊళ్ళోనే వుంటున్నారు! ఏసుని వెంటనే అక్కడికి తీసుకువెళ్ళి విషయాలు అన్నీ వివరంగా చెప్పేయండి!"

కయిపలో తిరిగి ఉత్సాహంపుంజుకుంది. - "మరికనేం? పదండి ఎంతసేపూ?" అంటూ అందరివైపు చూశాడు.

"అయితే శలవు తీసుకుంటాము ప్రభూ!" అన్నారు అన్నా, కయిపలు.

'అలాగే' అన్నట్టు తల ఊపి భవనంలోకి వెళ్ళడానికి వెనక్కి తిరిగాడు పిలాతు.

సేనాని ఏసుని బయటికి తీసుకువచ్చాడు. ఏసు ఎక్కడ పారిపోతాడోనని జాగ్రత్తతో అతి జాగ్రత్తగా పట్టుకుని వున్నారు సైనికులు.. ఏసు మొహం నిర్లిప్తంగానే వుంది.

పిలాతు ఏసువైపు చూసి భవనంలోకి వెళ్ళిపోయాడు.

### 3

మధ్యాహ్నమయింది-

పిలాతూ, అతని భార్య వెడల్పాటి బల్ల మీద భోజనాన్ని వుంచుకుని తింటూ వున్నారు. ఇద్దరు పరిచారకులు వాళ్ళకేమి అవసరమో కనుక్కుని మరీ వడ్డిస్తున్నారు.

బల్ల మీద 'పస్కా' రొట్టెలూ, మాంసం, చేపలతో వండిన రకరకాలయిన వంటకాలు పింగాణీ పాత్రలలో ఘుమఘుమలాడుతున్నాయి. వాటికి ఒక వైపు ఆపిల్ పళ్ళు వున్న గాజు పాత్ర... దాని పక్కనే పొడుగాటి గాజు పాత్రలో నల్లటి ద్రాక్షారసం, దానికి ఇరువైపులా రసాన్ని తాగడానికి అనువైన వెండి గిన్నెలు వున్నాయి.

"మీరు ఏసుకి ఏదయినా కఠిన శిక్ష వేస్తారేమో ననుకున్నా... అందుకే పరిచారికతో మీకు పత్రం రాసి పంపాను!" అంది పిలాతు భార్య. భోజనం చేస్తున్నదల్లా కాసేపు ఆపి పిలాతు వైపు చూసింది.

"నేనేం తెలివితక్కువ వాడినా! వెంటనే శిక్ష వేయడానికి... అసలు, ఈ ప్రధాన యాజకుల్ని చూస్తే నాకు

ఒకటే ఒళ్ళు మండుతుంది... ఎప్పుడూ ఇంతే ఏదో ఒక పనికి మాలిన పనితో నన్ను సందిగ్ధంలో పడేస్తూ వుంటారు. అందుకే– నా కేమీ ఈ విషయంలో నిమిత్తం లేకుండా వుండాలనే హేరోదు దగ్గరికి పంపినది. అది పాపమో, పుణ్యమో అంతా అతనే చూసుకుంటాడు"

"మీరు పొరపాటు చేశారు. ఆయన దగ్గరికి పంపకుండా వుండాల్సింది! మీరు ఏసుని నిర్దోషిగా ప్రకటించేసి వదిలేసి వుంటే మీకెవరు అడ్డు చెప్పేవాళ్లు!"

"అక్కడే నువ్వు పొరబడుతున్నావు! ఈ యాజకులు వున్నారే 'అన్నా, కయిపలు' ఉత్త నీచులు... వీరికి సీజరు చక్రవర్తి దగ్గర పెద్ద పలుకుబడి వుంది. అనవసరంగా చక్రవర్తితో నాకు స్పర్ధలు ఏర్పడేలా చేసి మనల్ని ఇబ్బంది పెడ్తారు!"

"అదీ నిజమే..." అందామె సాలోచనగా.

భోజనాలు అయిపోగానే ఇద్దరూ మంచం పైన కూచున్నారు. పిలాతు హుక్కా పీలుస్తూ వుండిపోయాడు.

"పాలకులకు జయము!" అంటూ గది బయట సైనికుడు వచ్చి నిలుచున్నాడు.

"ఏమిటి విశేషం?" అన్నాడు పిలాతు లేవకుండానే.

"వేగులు వచ్చారు ప్రభూ! తమతో ఒక్క ముఖ్య విషయం మనవి చేయాలని అన్నారు ప్రభూ!"

"అయితే నా రహస్య గదిలో వుండమని చెప్పు!"

సైనికుడు వెళ్ళిపోయాడు.

కాసేపు హుక్కా పీల్చాక– అక్కడి నుంచిలేచి తన రహస్య గదికి వెళ్ళాడు పిలాతు. అప్పటికే అక్కడ ఒక వేగు వున్నాడు.

"పాలకులకు అభివాదాలు!"


"ఊ. అసలు విషయం ఏమిటో..."

"నేను హేరోదు పాలకుల వారి కొలువు నుంచీ తిన్నగా ఇక్కడికే వస్తున్నాను ప్రభూ!

విషయం ఏమిటో గ్రహించాడు పిలాతు.

"ఏసు విషయమేనా– ఏమయింది?"

"అవును ప్రభూ! ఏసుని హేరోదు




పాలకులు సాదరంగా ఆహ్వానించారు. ఏసు బోధనలు గురించీ, మహిమలు గురించీ ఎన్నో విన్నట్టు తెలిపారు. తమ గలిలియ దేశస్థుడు ఇలా గొప్ప పేరు మోయడం తమకి ఎంతో గర్వంగా వున్నదని పొగిడారు. తమ కోసం ఒక్క మహిమనైనా చేయవలసినదిగా కోరారు ప్రభూ! అయితే, ఏసు పాలకుల మాటలు ఏమీ విననట్టుగానే వున్నాడు. పెదవి అయినా విప్పలేదు ప్రభూ! అంతలో ప్రధాన యాజకులు కలుగజేసుకుని ఇక్కడ చేసిన ఆరోపణలన్నీ చేశారు... అయినా, పాలకులు అవేమీ పట్టించుకోలేదు ప్రభూ! పైగా యూదయ దేశ పాలకులయిన తమరు ఆయన యందు గౌరవంతో ఏసుని వారి వద్దకు పంపినందుకు ఎంతో పొంగిపోయారు ప్రభూ!"

"అయితే, హేరోదు గారు కూడా ఏసుని శిక్షించలేదన్నమాట!"

"అంతేకాదు ప్రభూ! కొత్తమేలిరకపు నిలువుటంగీని ఏసుకి తొడిగించి మరీ పంపారు! తమరే తీర్పు ఇవ్వవలసినదిగా మరీ మరీ చెప్పి పంపారు. తమకు అభినందలు అందజేయవలసినదిగా ప్రధాన యాజకులకి చెప్పి పంపారు– హేరోదు పాలకులు!" అని వున్న విషయం తెలిపేసి పిలాతు వద్ద సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు వేగు.

పిలాతు మళ్ళీ ఆలోచనల్లో పడ్డాడు. గోటితో పోతుందనుకున్న విషయం గొడ్డలి దాకా రావడం ఇబ్బందిగా వుంది పిలాతుకు.

"అయితే, ఏసు తిరిగి మీ దగ్గరికే వస్తున్నారా?" అన్న తన భార్య మాటలతో ఆలోచనల్లోంచి తేరుకున్నాడు పిలాతు. మౌనంగా భార్య వైపు చూశాడు.

"తీర్పు విషయంలో మాత్రం జాగ్రత్తసుమండీ! రాత్రి నాకు వచ్చిన కలల్ని నిజమయ్యేట్టు చేసేరు మరీ!..." అంటూ పిలాతు భుజాల చుట్టూ చేతులు వేసింది– చేరువగా వచ్చి.

పిలాతు భార్య వైపు కొన్ని క్షణాలు కన్నార్పకుండా సూటిగా చూసి నవ్వి– "పిచ్చిదానా!" అన్నాడు.

"భోంచేశాక చిన్న కునుకయినా తీస్తే మనసు ప్రశాంతంగా వుంటుంది!" అంది పిలాతు నుద్దేశించి.

"పాలకులకు జయము!" అన్న మాటలు వినబడడంతోటే పిలాతు నవ్వుతూ– "నాకు అంత అదృష్టం కూడానా?"

సైనికుడు వాకిటనే నిలుచుని వున్నాడు.

ఏమిటన్నట్టు చూశాడు పిలాతు. ఏసుని ప్రధాన యాజకులు తీసుకుని వచ్చినట్టూ, పిలాతు కోసరం ఎదురు చూస్తున్నట్టు తెలిపి వెళ్ళిపోయాడు సైనికుడు.

"కాలం ఎంత చిత్రమైనదో చూశావా? ఇన్నాళ్ళూ నేను హేరోద్దూ ఇద్దరం ఎంత విరోధులమో! ఈ ఏసు వల్ల ఈ వాళ్టి నుంచీ హేరోదు మిత్రుడయ్యాడు. నిజంగా హేరోదుమీద నాకు అపారమైన గౌరవం కలుగుతోంది" అంటూ నవ్వుకుంటూ బయల్దేరాడు పిలాతు.

4

"మళ్ళీ తీసుకువచ్చారేం?" అడిగాడు పిలాతు– ఏమీ ఎరగని వాడికిమల్లే, ప్రధాన యాజకుల్ని ఉద్దేశించి.

"హేరోదు గారు మీ దగ్గరకే తీసికెళ్ళమని చెప్పారు!" అన్నాడు కయిప– కొద్దిగా నవ్వాలని ప్రయత్నిస్తూ.

"అయితే ఆయనకు కూడా ఇతనిలో ఏ నేరమూ రుజువు అయినట్టు లేదన్నమాట!"

ఏసు ఇవన్నీ విననట్టుగానే ఎటో చూస్తూ, అక్కడ ఏమీ జరగనట్టుగానే వున్నాడు.

"అదికాదు... మీరు..." అంటూ ఏదో చెప్పబోయి ఆగాడు అన్నా.

"పాలకులు ఏసుని సిలువ వేయాలి!" అంటూ యూదులు గోల చేయడం ప్రారంభించారు.

"ఏ నేరమూ చేయని వాడిని సిలువ వేయమనడం నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది!" అన్నాడు పిలాతు– గంభీరంగానే.

"అదేమిటీ! ఏ నేరమూ చేయలేదంటున్నారు! తనని దేవుని కుమారుడిగా చెప్పకుంటూ వున్నాడు. అది దైవ దూషణ కాదా ప్రభూ!" అన్నాడు యూదులలో ఓ నడివ్రాయపు మనిషి.

"దైవ దూషణకి సిలువ వేయమని రోమను చట్టాలలో లేదే?" అన్నాడు పిలాతు– కనుబొమల్ని ముడిచి.

"వీణ్ణి చంపేయండి! సిలువ వేయండి!!" అంటూఒకటే గోల మళ్ళీ ప్రారంభమయింది.

'ఏం చేయడమా' అన్నది పాలుపోవడం లేదు పిలాతుకు. టక్కున ఒక ఆలోచన వచ్చింది. "మీరు కొంచెం నెమ్మదిగా వుంటే బావుంటుంది" అంటూ గట్టిగా అరిచాడు పిలాతు.

నెమ్మదిగా సద్దుమణిగిన తర్వాత అన్నాడు పిలాతు– "చూడండీ! ఈవాళ పస్కా పండుగ. కాబట్టి ఈ సందర్భంగా ఒక ఖైదీని విడుదల చేసే ఆచారం ఎప్పటి నుంచో వుంది... నేను ఇద్దరి పేర్లు సూచిస్తాను. అందులో ఎవరో ఒకర్ని విడుదల చేయమని మీరు కోరినట్టయితే వారిని విడుదల చేస్తాను!"

"అలాగే!" అంటూ కేకలు.

"ఇద్దరిలో ఒకరు బరబ్బా! బరబ్బాని

,సరించి తెలియని వారు వుండరు. ఈ ఎరూషలేం నగరంలోనే పెద్ద తిరుగుబాటుదారూ, ఎన్నో హత్యలు చేసిన హంతకుడూ... ఇక రెండోవాడు మన ముందు నిలుచున్న మనిషి- ఏసు... వీరిద్దరిలో ఎవర్ని విడుదల చేయమంటారో చెప్పండి!"

"బరబ్బానే!" గట్టిగా కేకలు.


"బరబ్బానా! పేరు మోసిన హంతకుణ్ణా!" అన్నాడు పిలాతు రెట్టింపు గొంతుతో.

"అవును... హంతకుడే మేలు దైవ దూషణ చేసే వాడి కంటే! బరబ్బానే విడుదల చేయాలి! ఏసుని సిలువ వేయాలి!" అంటూ పెద్ద ఎత్తున కేకలు.

పిలాతుకు ఆ కేకలు వేస్తున్న వాళ్ళ మీద విపరీతమయిన కోపం వచ్చేసింది. తనే చక్రవర్తి అయి వుంటేనా అందర్నీ ఒకే మారు సిలువ వేయించి వుండేవాడు! అయినా ఏమీ కోపం లేనట్టు సేనానిని పిలిచి "బరబ్బాని విడుదల చేయించు!" అంటూ ఆదేశించాడు పిలాతు. సేనాని అక్కడి వించి వెళ్ళిపోయాడు.

"ఒక్క మాట! ఇతనిలో నాకు ఇంత వరకూ ఏ నేరమూ కనబడలేదు. ఎట్లా సిలువ వేయడం!" అంటూ అందరికీ స్పష్టంగా వినిపించేలా గట్టిగా మాట్లాడాడు. కోపం కనిపించకుండా వుండాలని ప్రయత్నించాడు, అయినా అతని మాటల్లో స్పష్టంగా కోపం ధ్వనించింది.

మునుపటి ఆరోపణలే మళ్ళీ




వేయడం ప్రారంభించారు అందరూ.

"దైవ ద్రోహికి సిలువ వేయాలి!"

"రాజద్రోహికి సిలువ వేయాలి!"

అంటూ విపరీతమైన గోల అరుపులూ, కేకలూ...

"మరయితే, మీ యూదుల రాజుకి సిలువ వేయమంటారా? అన్నాడు పిలాతు. 'యూదుల రాజు' అని అనడం అక్కడి వాళ్లను మరింతగా నొప్పించాలనే పిలాతు ఉద్దేశం.

"వాడు మాకు రాజు కాదు... రాజయినా, చక్రవర్తి అయినా సీజరే మాకు..." అన్నారు ముక్తకంఠంతో యూదులు.

ఇదంతా నవ్వు మొహాల్తో చూస్తున్నారు- అన్నా, కయిపలు.

ఈ లోగా సేనాని వచ్చాడు. అతని చెవిలో ఏదో చెప్పాడు పిలాతు వెళ్ళిపోయాడు సేనాని.

పొద్దు వాలుతోంది-

పెద్ద చెక్కదిమ్మెలతో తయారు చేసిన సిలువని అక్కడికి సేనలు మోసుకుని వచ్చారు. సిలువ పైభాగంలో పిలాతు ఆదేశం మేరకు "నజరేతు ఏసుయూదుల రాజు" అని హిబ్రూ, గ్రీకు, లాటిను భాషలలో రాసి వుంది.

అది చదివి అక్కడున్న వాళ్ళందరి మొహాలూ మల మలమాడిపోయాయి. "పాలకులు ఎందుకిలా రాయించారో అర్థం కావడంలేదు! అన్నాడు కయిప- మరింత మొహం మాడ్చుకుంటూ.

"కనీసం- 'నేను యూదుల రాజుని అన్నాడు' అనయినా రాయించండి!" అన్నాడు అన్నా.

"ఏమో, నా కట్లా తోచింది రాయించాను!" అన్నాడు పిలాతు నిర్లక్ష్యంగా.

అక్కడే వున్న ఓ పరిచారకుడిని పాత్రలో నీళ్ళు తేవలసినదిగా చెప్పాడు పిలాతు. కాసేపట్లో వెడల్పాటి పాత్రలో నీళ్ళు తెచ్చాడు పరిచారకుడు. అందరి ఎదురుగా ఇంతవరకూ చేసిన దాంట్లో తను తప్పేమీ లేనట్టు నీళ్ళలో చేతులు కడిగేసుకుంటూ అన్నాడు పిలాతు- "నేను ఈ మనిషి విషయంలో నిమిత్త మాత్రుడిని... దీని ఫలితం ఏదయినా వుంటే అంతా మీదే!"

"ఓ... అట్లానే కానీయండీ! వాడి విషయంలో పాప పుణ్యాలు ఏవయినా వుంటేఅవన్నీ మావీ, మా పిల్లలవీ..." అన్నారు అందరూ.

"సేనానీ! పద్ధతి ప్రకారం ఏసుని కొరడాలతో కొట్టించి సిలువ వేసేయండి!" అని చెప్పేసి గిరుక్కున వెను దిరిగాడు పిలాతు. అతని గొంతులో చెప్పలేనంత బాధ గూడుకట్టుకుని వుంది.

తననే కరుణతో చూస్తోన్న ఏసు వైపు ఓసారి చూసి అక్కడి నుంచి టక టకా అడుగులు వేస్తూ భవనంలోకి వెళ్ళిపోయాడు పిలాతు.

అల్లరి మూకల అరుపులతో, కేకలతో నిండిపోయింది ఆవరణ అంతా.

